TANA FOUNDATION INDIA

Project Vaaradhi

Cluster Meeting Report

2019-2020 Phase-1

Leadership & Motivation

Academic Assessment

Basic Needs at School

Cluster Approach

Parental Counselling

Health Screening

Peer Learning

Nutritional Supplements & Sanitary Pads

TRANSITION FROM 2018 – 2019

2018-19 సంవత్సరం లో 550 మందికి 192 మంది విద్యార్థులు 10 వ తరగతి పూర్తి చేసుకోవడం జరిగింది. మరియు దాదాపు 15 మంది విద్యార్థులు DROP OUT అవ్వడం జరిగింది. అందుకారణంగా ఈ సంవత్సరం (2019-20) లో 200 మంది ని కొత్తగా తీసుకోవడం జరిగింది.

ఇందులో భాగంగా ఈ సంవత్సరం (2019-20) లో 3 పాఠశాల లను కొత్తగా తీసుకోవడం జరిగింది. వాటి వివరాలు

- 1. PERUMALLAPURAM ZPHS
- 2. KONAPAPAPETA ZPHS
- 3. UNDURU ZPHS

ఈ మూడు, కొత్త స్కూల్స్ కావడం వళ్ళ క్లస్టర్స్ 3 పెరగడం జరిగింది. అందుకారణంగా 65 పాఠశాలలను 17 క్లస్టర్స్ గా విభజించడం జరిగింది.

1. క్లస్టర్ విధానం – Cluster Approach

వారధి ప్రాజెక్ట్ కేవలం పిల్లలకు విద్య మరియు ఆరోగ్యపరమయిన అవసరాలను తీర్చడమే కాకుండా వాటితో పాటుగా వారిలో మానసిక బలాన్ని, జీవన నైపుణ్యాలని పెంపొందిస్తూ, జీవితంలో ముందడుగు వేసేలా కృషి చేస్తోంది.

వారధి యొక్క ముఖ్య ఉద్దేశాన్ని నెరవేర్చాలంటే సాధ్యమయినన్ని సార్లు పిల్లలకు దగ్గరగా వెళ్లి, వారితో మాట్లాడటం, ఒక కొత్త ఉత్సాహాన్ని నింపడం, మేము మీకోసం ఉన్నామనే ధైర్యాన్ని పెంపొందించడం చాలా అవసరం. దీనికోసం పడాల చారిటబుల్ ట్రస్ట్ ఎంపిక చేసుకున్న విధానమే '' Cluster Approach''.

విద్యా సంవత్సరం మొదలయిన మొదటి నుండి మూడు దఫాలుగా (3 Phases) క్లస్టర్ మీటింగ్ లను విభజించడం జరిగింది.

ఈ విధానం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని, చదువులో వారి పురోగతిని, ఇంట్లో పరిస్థితిని, ఇతరత్రా వారు రాణించిన సర్టిఫికెట్స్ మరియు మానసిక స్థితిని దగ్గరగా పర్యవేక్షించడం జరుగుతోంది.

Cluster Team:

- Project lead
- Project Coordinators
- Swechha trainers
- Registered Doctor (MBBS)
- Medical Lab Technician
- Tailors (Male & Female)

2. Cluster 1 లక్ష్యం – Goals

- ✓ చదువులో వెనుకబడిన వారిని ప్రోత్సహించడం
- ✓ ఆరోగ్య సమస్యలను పరిశీలించి పరిష్కరించడం
- ✓ ఈ సంవత్సరం లో వారు సాధించిన , నేర్చుకున్న విషయాలను తెలుసుకోవడం
- ✓ జీవన నైపుణ్యాల పై తర్ఫీదు ని ఇవ్వడం
- ✓ నాయకత్వ లక్షణాలను పెంపొందించడం
- ✓ ఆడపిల్లలకు ప్రస్తుత పరిస్థితుల పై అవగాహన కల్పించడం
- ✓ తల్లిదండ్రులకు పిల్లల పై శ్రద్ధ వహించే విధంగా కౌన్సిలింగ్ చేయడం

3. సదుపాయాలు

- ❑ సంవత్సరానికి సరిపడే నోటు పుస్తకాలు, పెన్నులు
- ❑ జామెట్రీ బాక్స్
- ❑ ఎగ్జాం పేడ్ (పరీక్ష అట్ట)
- ❑ స్కూల్ బ్యాగ్
- ❑ Pediasure బాటిల్స్
- ❑ ఆడపిల్లలకు శానిటరీ నాప్కిన్స్

4. విధానం – Approach

1. **Registration :** క్లస్టర్ మీటింగ్ కి పిలిచినటువంటి పిల్లలని, వారి తల్లిదండ్రుల పేర్లు మరియు ఫోన్ నెంబర్ లను నమోదు చేసుకోవడం.

2. **BMI :** పిల్లల BMI ను తీసుకుని 15 పాయింట్స్ కంటే తక్కువ ఉన్న వారికి న్యూట్రిషన్ supplements ఇవ్వడం.

3. **Health Screening :** వచ్చిన అందరి పిల్లల్ని ఒక్కొక్కరిగా వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడానికి ఒక Registered Doctor ని తీసుకువెళ్ళడం జరుగుతుంది. తద్వారా health problems ఉన్న పిల్లలకు మందులు మరియు Syrups ఇవ్వడం జరిగింది. అవసరమైన పిల్లలను higher centres కి refer చేయడం జరుగుతుంది. కొత్తగా తీసుకున్న పిల్లలకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ తో బ్లడ్ గ్రూపింగ్ మరియు హిమోగ్లోబిన్ శాతాన్నిపరీక్షించడం జరుగుతుంది.

4. **వారధి పిల్లల పండుగ వివరణ :** మన వారధి పిలలలో పోటీతత్వాన్ని పెంచడానికి మరియు వారి మీద వారికి నమ్మకాన్ని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచడానికి ఈ సంవత్సరం కొన్ని అంశాల మీద మన వారధి పిల్లలు 550 మందిలో కొన్ని పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు ఆగష్టు నెలలో నిర్వహించడం జరుగుతుంది అని, ఆ అంశాలను వారికి వివరించడం జరుగుతుంది.



5. **పేరెంట్ కౌన్సిలింగ్ :** తల్లిదండ్రులకి సరియైన పరిశుభ్రత లేకపోవడం, లేచి నిలబడి మాట్లాడలేకపోవడం, పిల్లల పట్ల సరియైన బాధ్యత లేకపోవడం వల్ల నష్టాలను వివరిస్తూ, కౌమార దశలో పిల్లలని ఎలా చూసుకోవాలో, వారి నడవడికను, ప్రవర్తనను ఎలా పర్యవేక్షించాలో, ఎటువంటి సూచనలు పిల్లలకి ఇవ్వాలో అనే విషయం పై నిజజీవిత ఉదాహరణలతో వారికి అవగాహన కల్పిస్తూ, పిల్లలకు తల్లిదండ్రుల నుండి చెడు ప్రభావాలు పడకుండా, పిల్లలకు వారు మార్గదర్శకంగా ఉండాలని సూచిస్తాము. ముఖ్యంగా పిల్లలలో ఉన్న లోపాలను పక్కన పెట్టి వారిలో ఉన్న బలాలను పెంచుకుంటూ పోతే వారు ఒక ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశం ఉంది అని వివరించడం జరుగుతుంది.

6. **Peer Learning :** పిల్లలకు మనం పెట్టిన ఎగ్జామ్స్ ని బట్టి వాళ్లకు వచ్చే మార్క్స్ మరియు వారు లేచి నిలబడి మాట్లాడే విధానాన్ని బట్టి కొంత మందిని లీడర్స్ గా ఎంపిక చేయడం జరిగింది. వారికి కొంత మంది Dullers ని అప్పగించి Basics in Telugu, English & Maths వారికి నేర్పించమని చెప్పడం జరుగుతుంది.

7. **Swechha Book & Sanitary Napkin పంపిణి :** కౌమార దశలో ఉన్న ఆడపిల్లలందరికి శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేసి, తగు జాగ్రత్తలను తల్లి సమక్షంలో చెప్పడం జరుగుతుంది. అంతేకాకుండా వారధి పిల్లల తల్లితండ్రులకు స్వేచ్ఛ handouts కూడా ఇవ్వడం జరిగింది. రుతుస్రావ పరిశుభ్రత గురించి చెప్తూ ఆ బుక్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.

Swechha Handout

8. **Academic Assessment :** కొత్తగా తీసుకున్న పిల్లల academics ని టెస్ట్ చేసి వారిలో లీడర్స్ ని ఎంపిక చేసే భాగంగా వారికి తెలుగు, ఇంగ్లీష్ మరియు లెక్కలు ఎగ్జామ్స్ పెట్టడం జరుగుతుంది.

9. **Dress Measurements :** male మరియు female tailors ని తీసుకువెళ్ళి పిల్లలకు వారి body measurements ని బట్టి బట్టలు కుట్టడానికి కొలతలు తీసుకోవడం జరుగుతుంది.

10. **Feedbacks from Students & Parents :** ఈ ఇంటరాక్షన్ ద్వారా పిల్లలు మరియు తల్లిదండ్రులు ఏమి నేర్చుకున్నారు? బయటకి వెళ్లి ఏమి పాటిస్తారు? అని వాళ్ళ చేత మాట్లాడించడం జరుగుతుంది.

5. ప్రణాళిక – SCHEDULE

- ఈ విధంగా 65 వారధి పాఠశాలలను 17 క్లస్టర్స్ గా విభజించి, ఒక రోజు ఒక CLUSTER చొప్పున మీటింగ్ లను ఏర్పాటు చేయడమయిడం జరుగుతుంది. ఇప్పటివరకు 10 క్లస్టర్స్ ను పూర్తి చేయడం జరిగింది. వాటి వివరాలు

S. No	Date	Cluster Venue	Attendees (Students & Parents)
1	24-06-2019	Yeleswaram	58 & 29
2	25-06-2019	Raparthi ZPHS	44 & 19
3	27-06-2019	Kakinada Rural	52 & 35
4	28-06-2019	Kakinada Urban -1	29 & 13
5	29-06-2019	Kakinada Urban -2	30 & 24
6	01-07-2019	Samalkot	32 & 25
7	02-07-2019	OBS (PTP-2)	50 & 20
8	04-07-2019	Perumallapuram ZPHS	10 & 8
9	05-07-2019	Konapapapeta ZPHS	36 & 20
10	06-07-2019	Unduru ZPHS	10 & 10

విద్యార్థుల స్పందనలు – Student Feedbacks

నిజాయితీ గా ఉండాలి, మనం పరీక్ష వ్రాసినప్పుడు పక్కవారి పేపర్ లో చూడ కుండా వ్రాయాలి, నాకిది రాదు అనుకునే కంటే నాకు ఇది రావాలి అని కృషి చేసినప్పుడే మనం విజయం సాధించగలము.

D.Durga Devi, Peddanapalli

Healthy గా ఉంటేనే మనం బాగా చదువుకోగలము, బాగా ఆడుకోవాలి, వ్యాయామం చేయాలి, జంక్ ఫుడ్ జోలికి వెళ్ళకుండా, ఇంట్లో చేసిన ఆహార పదార్థాలను మాత్రమే తింటే మనం ఆరోగ్యం గా ఉంటాము.

A.Durga Malleswari, Yeleswaram

నిజాయితీ అంటే ఇతరులు నమ్మదగిన వ్యక్తి లా ఉండడము. సమయానుకూలం గా మారకూడదు. మనకు అవసరం లేని వస్తువు ఇతరులకు ఉపయోగపడవచ్చు కాబట్టి ఇతరులకు దానం చేయవచ్చు. మనకు మాత్రమే అన్ని తెలుసు అనుకోకూడదు, పెద్దలకు గౌరవం ఇవ్వాలి.

Nikhitha, Yeleswaram

ముందు సారి జరిగిన స్వచ్ఛ విద్యార్థి గురించి చెపుతూ ఎదుటివారికి ఎటువంటి సమయం లో నైన సహాయం చేయాలి అది మన కనీస బాధ్యత. నేను 8 వ తరగతి నుండి 9 తరగతి కి వచ్చిన తర్వాత నా పుస్తకాలు అన్ని పుస్తకాలూ లేని అమ్మాయికి ఇచ్చాను.

Devi Varalakshmi, AKPM

వినయం, విదేయత అనేవి మనకు ఎప్పుడు ఉండాలి పెద్దవాలు మనతో ఎలా ప్రవర్తించిన మనం మాత్రం వినయం తో నడుచుకోవాలి.

Barla Jyothi, AKPM

కృషి అనేది ఏ పని అయిన కష్టపడి కాదు ఇష్టపడి చేయాలి కృషి అనేది బద్ధకం లేకుండా పట్టుదల తో చేసినప్పుడే విజయం వస్తుంది.

Dalli Leela Devi, AKPM

తల్లిదండ్రుల స్పందనలు – Parents Feedbacks

నేను ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. కానీ చదువుకోక పోవడం వల్ల చాలా కష్టాలు పడ్డాను నాలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదు. మీరు పిల్లలకు, మాకు చాలా ఉపయోగ పడే విషయాలు చెప్పారు వాటిని మేము, పిల్లలు కూడా పాటిస్తాము.

Parent (P Nagamani)

ఈ సంస్థ వాళ్ళు మనకు చాలా మంచి విషయాలు చెబుతున్నారు కానీ మనలో మార్పు రావాలి బయట చాలా సమయం వృధా చేస్తాము కానీ ఇక్కడ కి వచ్చి 1 గంట సమయం కూర్చోవడానికి చాలా ఇబ్బంది పడిపోతాము. వాళ్ళు చెప్పే మంచి మాటలు విని పాటిద్దాం.

Parent (K Satyavathi)

తల్లిదండ్రులు లేని పిల్లలను తీసుకొంటారు అంటే మాములుగా బుక్స్ ఇచ్చి పంపేస్తారు అనుకున్నాను కానీ వీళ్ళకోసం ఇంత శ్రద్ధ పెడతారు అనుకోలేదు పిల్లలే కాదు మనంకూడా చాలా నేర్చుకోవాలి వీళ్ళు చేసేదానికి ప్రతిఫలం చూపించాలి.

Parent (K Suryavathi)

ప్రతి ఆడపిల్ల చదువుకోవాలి. చదివించుకోవడానికి వారధి కార్యక్రమం మనకు భరోసా ఇస్తున్నారు. చదువు వల్ల వచ్చే ఉపయోగాలు తెలుసుకున్నాము. పిల్లల పట్ల పెద్దవాళ్ళు బాధ్యతతో ఉండాలని తెలుసుకున్నాను.

Parent (A Rajeswari)

తల్లిదండ్రుల దగ్గర నుండి పిల్లలు ఏమి నేర్చుకోవాలి అనే విషయాలు తెలియజేసారు. మేము ఎంత బాధ్యతతో ఉండాలో తెలుసుకున్నాము. మీ సంస్థ యొక్క సేవలు నిజంగా అభినందించ దగినవి.

Parent (K Jyothi)

ఈ రోజు నేను ఈ సెషన్ వినడం వల్ల నేను కూడా నన్ను నేను మార్చుకోవాలి అనుకుంటున్నాను. నేను మా అమ్మాయి ఉండగా TV ముందు ఎక్కువ సమయం గడిపేదాన్ని కానీ ఇప్పటి నుండి టీవీ సీరియల్స్ చూడడం మానేస్తాను. ఈ సంస్థ వారు చాలా మంచి విషయాలు చెపుతున్నారు కనుక మనం మన పిల్లల్ని సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయాలి.

Parent (D Devi)

పిల్లలకు నూనే తో చేసిన పదార్థాలు, జంక్ ఫుడ్ పెట్ట కూడదు అని తెలుసు కున్నాను. మంచి ఆహారం పెడితే ఆరోగ్య పరంగాను, చదువు పరంగాను బాగా ఉంటారు అని తెలుసుకున్నాను.

Parent (Jubedha)

ఉపాధ్యాయుల స్పందనలు – Teachers' Feedbacks

ఈ రోజు పడాల చారిటబుల్ ట్రస్టు వారు వారధి అనే ప్రాజెక్టు ద్వారా తల్లి కానీ, తండ్రి కాని లేదా ఇద్దరూ కానీ లేనటు వంటి పది మంది విద్యార్థులను మా పాఠశాల నుండి దత్తత తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా వారికి స్కూలు బ్యాగు నోటుబుక్స్, న్యూట్రిషన్ పౌడర్స్ అందించడం జరిగింది మరియు వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కూడా ఇవ్వటం జరిగింది. మరియు వారధి ప్రాజెక్టు ద్వారా సెలక్ట్ కాబడిన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన విద్య మరియు వైద్య అవసరాలు తీర్చడానికి తాము తండ్రి స్థానంలో నిలబడతామని వారు బాగా చదువుకుని ఉన్నత స్థితికి రావాలని వారు ఆకాంక్షించారు.

లాలబహదుర్ శాస్త్రి చిన్న తనం లో ఒక మామిడి తోట కి వెళ్లి దొంగతనం చేస్తుంటే దొరికిపోయారు. అప్పుడు అతను నన్ను కొట్టొద్దు నాకు తండ్రి లేడు అని చెప్తే అప్పుడు ఆ తోటమాలి తండ్రి లేడు కాబట్టే ఎక్కువ బాధ్యత కలిగి ఉండాలి అని చెప్పాడు. అప్పటి నుండి ఆ విషయాన్ని నరనరాల్లో జీర్ణించుకుని ఎన్ని అవరోధాలు ఎదురైనా తన చదువుని పూర్తి చేసుకుని తన కుటుంబాన్ని నిలబెట్టుకుంటూ మన దేశానికి రెండవ ప్రధాన మంత్రి అయ్యారు. అందువల్ల మీరు తల్లిదండ్రులు లేరు అని బాదపడకుండా ఎన్నో విజయాలు సాధించవచ్చు.

ఇటువంటి ఒక మహోన్నత కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులను కూడా దత్తత తీసుకున్నందుకు మా పాఠశాల తరపున పడాల చారిటబుల్ ట్రస్ట్ మరియు TANA Foundation వారికి ధన్యవాదములు.

HM, Unduru ZPHS

ఈ సంస్థ వారు మన పాఠశాలకు ఇచ్చిన ఈ అవకాశాన్ని మనం చక్కగా ఉపయోగించుకుని, మన పాఠశాలకు అదే విధంగా ఈ సంస్థ కు మంచి పేరు తీసుకువచ్చే విధంగా మీ ప్రవర్తన ఉండాలి.

HM, Perumallapuram ZPHS

ఈ సంస్థ వారు మీకు కల్పించిన ఈ సదుపాయాలను చక్కగా ఉపయోగించుకుని మీరు మంచి స్థాయికి ఎదిగి ఇలా అనేకమందికి ఉపయోగపడాలి.

HM, Konapapapeta ZPHS

Spoken English Classes

ఏలేశ్వరం లో చదువుతున్న కొంతమంది పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు లు పెట్టడం జరిగింది. ఆసక్తి ఉన్న పిల్లలు ప్రతి రోజు attend అవుతూ చాల చక్కగా నేర్చుకుంటున్నారు.

Feedbacks

నేను స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు కి వెళ్ళడం వలన నాకు చాలా ఆనందంగా ఉంది. ఎందుకంటే స్పోకెన్ ఇంగ్లీష్ లో నేను చాలా తెలియని విషయాలు నేర్చుకున్నాను. ఎలా మాట్లాడాలో ఎలా రాయాలో కూడా నేర్చుకున్నాను. *Annapurna, Yeleswaram Govt.HS*

నేను స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు లో Self Introduction, Grammar, Verb Forms, Parts of Speech, Tenses గురించి బాగా నేర్చుకున్నాను. నాకు ఇంగ్లీష్ లో మాట్లాడటం రాదు, సరిగ్గా రాయడం కూడా రాదు. కాని ఇప్పుడు ఏ పదమైన రాయగలుగుతున్నాను.

Nikhitha, Yeleswaram Govt.HS

స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు వల్ల నాకు తెలుగు, ఇంగ్లీష్ తప్పులు లేకుండా రాయడం కొంత వరకు వచ్చింది. *Abhishek, Yeleswaram Govt.HS*

స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసు నాకు ఎంత గానో ఉపయోగకరం. అసలు ఇంగ్లీష్ లో రాయడం, మాట్లాడటం నాకు వచ్చేది కాదు. ఇప్పుడు నేను అన్ని నేర్చుకున్నాను. రాయడం, Words చదవడం, ఇంగ్లీష్ లో మాట్లాడటం నేర్చుకున్నాను. *Durgamalleswari, Yeleswaram Govt.HS*

Alumni Counselling

ఈ సంవత్సరం Yeleswaram Govt. High School లో చదువుతున్న మన వారధి అమ్మాయి **మజ్జి రమా మాధురి** 10వ తరగతి లో 10/10 తెచ్చుకోవడం జరిగింది. అయితే తనను IIIT చదివించడానికి, దూరంగా పంపించడానికి ఇంట్లో వారు ఇష్టపడటం లేదు ఎందుకంటే అక్కడ ఏ విధంగా ఉంటుందో, ఎలా ఉంటుందో, రమా మాధురి ఉండగలదా లేదా అనే అపోహలు చాలా ఎక్కువుగా ఉన్నాయి అటువంటి అపోహలు వలన రమా మాధురి కూడా భయపడుతున్నది. అటువంటి సందర్భంలో **ప్రేమీల** (Vaaradhi Rollout – IIIT Student) రమా మాధురి ఇంటికి వెళ్లి IIIT క్యాంపస్ లో ఎలా ఉంటుందో, అక్కడ ఎటువంటి సెక్యూరిటీ ఉంటుందో, IIIT చదవడం వలన ఉపయోగాలు మొదలైన విషయాల గురించి చాలా క్లుప్తంగా వారికి వివరించడం జరిగింది. దీనితో ఇప్పుడు రమా మాధురి కి తన Family Members కు ఉన్న అపోహలు తొలగిపోయి రమా మాధురి ని IIIT లో సీటు వస్తే చదివించడానికి సిద్ధమే అని ఒప్పుకోవడం జరిగింది.

చిత్ర మాలిక– Pictures